క్లుప్తంగా

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి రిమాండ్

నూజివీడు: చెల్లని చెక్కు కేసులో కోర్టుకు సరిగా హాజరు కానందుకు నూజివీడుకు చెందిన మహమ్మద్ రహమాన్ ఖాన్‌కు స్పెషల్ మెజిస్ట్రేట్ వేల్పుల కృష్ణమూర్తి రిమాండ్ విధిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిందితుడు రహమాన్ ఖాన్ వాయిదాలకు సరిగా హాజరు కాని నేపథ్యంలో స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంటును జారీ చేసింది. పట్టణ పోలీసులు అరెస్టు వారెంట్‌ను అమలు చేసి రహమాన్ ఖాన్‌ను మంగళవారం కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం నిందితుడిని కోర్టు రిమాండ్‌కు పంపింది.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరం

నూజివీడు: ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటనే వ్యాధులు మన దరి చేరకుండా ఉంటాయని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. మండలంలోని రామన్నగూడెంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని మంగళవారం సబ్‌కలెక్టర్ పరిశీలించడంతో పాటు గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు పెరగకుండా మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటి వరకు గ్రామంలో డెంగీ కేసులు నమోదు కాలేదని, వైరల్ జ్వరాలు వస్తున్నాయని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ దయాల ఆశా సబ్‌కలెక్టర్‌కు చెప్పారు. వైద్యాధికారి సునందాకుమారి, సబ్‌యూనిట్ అధికారి యలమంద పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఏ.కొండూరు: మండలంలోని చీమలపాడులో క్యాన్సర్ బాధిత కుటుంబానికి ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి ఆర్థిక సాయం మంగళవారం అందించారు. వార్డ్‌మెంబర్ ఎండీ పర్వీన్ కొన్నాళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఆమె కుటుంబానికి ఎంపీపీ రూ.15వేలు అందించారు. జెడ్పీటీసీ భూక్య గనియా, సర్పంచ్ మోర్ల లక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగకృష్ణ, నరసింహారావు, సాంబయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు చెన్నారావు, వడ్డికాసులు, సతీష్, ఎండీ పాజు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

జూపూడి(ఇబ్రహీంపట్నం): ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా స్థాయి సమావేశం జూపూడిలోని ఎంపీపీ పాఠశాలలో మంగళవారం జరిగింది. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం మండల కమిటీ ఎన్నిక జరిగింది. మండల కమిటీ అధ్యక్షుడిగా బాణావత్ అమర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి ఆర్మ్‌స్ట్రాంగ్‌ను ఎన్నుకున్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు రెడ్‌స్టార్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసమే కిసాన్ క్రెడిట్ కార్డులు

ఆగిరిపల్లి: మండలంలోని అనంతసాగరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జయవర్ధన్ సురేంద్ర మాట్లాడుతూ రైతులు కిసాన్ క్రెడిట్ కార్డులు తీసుకుని వ్యవసాయ ప్రయోజనాలను పొందాలని సూచించారు. ప్రతి రైతుకు ఈ కార్డులు మేలు చేస్తాయన్నారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల జిల్లా సమన్వయకర్త కె శ్రీనివాసరావు, కౌన్సిలర్లు అశోక్ కుమార్, రాంబాబుపాల్గొన్నారు.

వరి పైరు పరిశీలన

చాట్రాయి: వర్షాభావంతో వరి పైరు ఎండి పోతుందని వ్యవసాయ శాఖ ఏడీఏ విద్యాసాగర్ తెలిపారు. మండలంలోని నరసింహారావుపాలెం, చనుబండ గ్రామాల్లోని చెరువుల కింద ఎండిన వరి పైర్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆదేశాల మేరకు ఎండిన వరి పైర్లను పరిశీలించామని చెప్పారు. ఈ సంవత్సరం వర్షపాతం 35 శాతం తక్కువ నమోదు కావడం, సకాలంలో అనువుగా వర్షాలు పడకపోవడంతో వరి పైరు ఎండి పోయిందని తెలిపారు. పంట వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేసి ఉన్నతాధికారులకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, వ్యవసాయ అధికారి శివశంకర్ పాల్గొన్నారు.

నేడు 'జగన్న ఆరోగ్య సురక్ష'

విస్సన్నపేట: మండలంలోని వేమిరెడ్డిపల్లి సచివాలయం పరిధిలో స్థానిక జెడ్పీ హైస్కూల్ వద్ద జగన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ మంగళవారం తెలిపారు.

కొణిజెర్లలో..

కొణిజెర్ల(గంపలగూడెం): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం గంపలగూడెం మండలంలోని కొణిజెర్లలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు.

జంగంగూడెంలో..

నూజివీడు: మండలంలోని జంగంగూడెంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరా న్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వీఏ విజయ్‌కుమార్ తెలిపారు.

'నామట్టి-నాదేశం' మహోన్నతం

జూపూడి(ఇబ్రహీంపట్నం): జన్మనిచ్చిన నేలతల్లిని, స్వేచ్ఛగా జీవించే అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నామట్టి-నాదేశం కార్యక్రమం మహోన్నతమైనదని జూపూడి సర్పంచ్ కాకి దేవమాత అన్నారు. స్థానిక నిమ్రా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన నామట్టి-నాదేశం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వైస్ ఎంపీపీ కళాశాల ప్రిన్సిపాల్ అక్బర్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి వెంకటేశ్వరరావు, కృష్ణ, బి.బాలాజీ పాల్గొన్నారు.

పేదలకు సంజీవని జగనన్న ఆరోగ్య సురక్ష

ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్


జి.కొండూరు మండలం హెచ్ ముత్యాలంపాడులో మందుల కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్


నూజివీడు మండలం యనమదలలో మందుల కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు


కొండపర్వలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

జి.కొండూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు సంజీవనిలా మారిందని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని హెచ్ ముత్యాలంపాడులో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జి.కొండూరు మండల పరిధిలో ఇప్పటి వరకు 13 గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించి 2,728 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరాలకు వస్తున్న స్పందనతో వైద్యాధికారులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారని అభినందించారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ ఆరోగ్య యజ్ఞంలో వైద్యాధికారులు, సిబ్బంది పనితీరును ప్రతిఒక్కరూ ప్రశంసించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు జక్రధరరావు, వ్యవసాయ సలహా మండల జిల్లా సభ్యుడు బ్రహ్మయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ లీలా శ్రీనివాసరావు, హెచ్ ముత్యాలంపాడు, కందులపాడు, ఆత్కూరు గ్రామాల సర్పంచ్‌లు సంధ్యారాణి, శ్రీదేవి, జయనాగవీణ, ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవి పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

నూజివీడు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండలంలోని యనమదలలో జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైసా ఖర్చు లేకుండా ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరేపల్లి శిరీష, జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, మండల స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్‌రావు, డెప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ దయాల ఆశా, ఎంపీడీఓ విజయ్‌కుమార్, సర్పంచ్ వెంకటేశ్వరరావు, నాయకులు రాంబాబు, కాసులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యాన్ని తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు అన్నారు. మండలంలోని ఈదులగూడెంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరత్నం, ఎంపీడీఓ శంకరావు, డెప్యూటీ తహసీల్దార్ పవన్, రామకృష్ణ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా


గుడిపాడు జగనన్న సురక్ష కార్యక్రమంలో సబ్ కలెక్టర్ తదితరులు

మునునూరు: 'జగనన్న ఆరోగ్య సురక్ష'తో అందరి ఆరోగ్యానికి భరోసా కలుగుతుందని నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష మండల టీమ్-2 అధికారి, తహసీల్దార్ దాసరి సుధ అధ్యక్షతన మంగళవారం గుడిపాడు హైస్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష గ్రామ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు కరీముల్లా, కిరణ్‌కుమార్, ప్రతాప్, అవినాష్, ప్రత్యేక వైద్య నిపుణులు ప్రవీణ్, ఎడ్విన్ రాజ్ 567 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 24 మందికి సబ్ కలెక్టర్ కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆర్.శ్రీదేవి శ్రీనివాస్, సీహెచ్ దామోదర్, వ్యవసాయ సొసైటీ డైరెక్టర్ రవిప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల సభ్యుడు వేమూరి సురేష్, గ్రామ పార్టీ కార్యదర్శి బి.నాగరాజు, సాంబ, ఎంపీడీఓ జి.రాణి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి స్రవంతి పాల్గొన్నారు.

వ్యాధులు గుర్తించి, నివారణ చర్యలు తీసుకోవాలి

మైలవరం: వ్యాధులను ముందస్తుగా గుర్తించి, వాటి నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మైలవరంలోని సచివాలయం-3 పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించి, రోగులను పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మైలవరం మండలంలో 13 జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో సుమారు ఏడు వేల మందికి వైద్య చికిత్సలు చేసినట్లు తెలిపారు. 2,166 మందికి బీపీతో బాధపడుతున్నారని, 1,777మంది మధుమేహ వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగిందన్నారు. 48 మందిని ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రిఫర్ చేసినట్లు తెలిపారు.

గంపలగూడెంలో..

గంపలగూడెం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గంపలగూడెం-2 సచివాలయం పరిధిలోని పెద్దబడిలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సర్పంచ్ కోట పుల్లమ్మ ప్రారంభించారు. శిబిరంలో గంపలగూడెం, ఉటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఎంఈఓ పీవీడీఎల్ నరసింహారావు, ఈఓ జి శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నరసింహారావు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం

ఏ.కొండూరు: పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని చీమలపాడులో మంగళవారం జగనన్న సురక్ష ఆరోగ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోర్ల లక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా, వైస్ ఎంపీపీ శివారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు సతీష్, చెన్నారావు, వడ్డికాసులు, వైద్యాధికారి స్వాతి, సూపర్‌వైజర్ మురళీ పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

కొండపర్వ(విస్సన్నపేట): ప్రజా ఆరోగ్యం పరిరక్షణే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పేర్కొన్నారు. మండలంలోని కొండపర్వ గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం స్థానిక ఎంపీయూపీ పాఠశాల వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పేదలు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లోనే వైద్యసేవలు అందేలా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, సర్పంచ్ జి.రమేష్‌బాబు, వైస్ ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివబాజీ, సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖరరావు, ఎంపీడీఓ వెంకటరమణ పాల్గొన్నారు.


కొత్తగూడెంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ విజయలక్ష్మి

రాయనపాడులో..

రాయనపాడు(విజయవాడరూరల్): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలకు ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తోందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. రాయనపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, గ్రామ సర్పంచ్ కల్యాణి, డాక్టర్లు పద్మావతి, ప్రసాద్, నాయకులు వాసు, పాపారావు పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. మంగళవారం మండలంలోని కొత్తగూడెంలో వైద్యులు విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషక విలువల గల ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చల్లగుళ్ల వెంకటేశ్వరరావు, సోమవరం సర్పంచ్ ఉప్పాల శోభన్‌బాబు, ఎంపీటీసీ సభ్యుడు చల్లగుళ్ల జగన్‌మోహనరావు, ఎంఈవో బ్రహ్మాచారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గాయత్రి, జ్యోతి పాల్గొన్నారు.


రెడ్డిగూడెం మండలం నాగులూరులో మందుల కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వసంత

జీకొత్తూరులో..

జీకొత్తూరు(తిరువూరురూరల్): మండలంలోని జీకొత్తూరులో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో వైద్యులు ఈ శిబిరంలో రోగులకు వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు.

రెడ్డిగూడెంలో..

రెడ్డిగూడెం: రోగికి జబ్బు బయట పడిన తర్వాత చేసే చికిత్స కంటే ముందస్తుగా వ్యాధులను గుర్తించి వాటిని నివారించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఉపయోగపడుతున్నట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. రెడ్డిగూడెం మండలంలోని నాగులూరులో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కర రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుపతి రావు, సర్పంచ్ నాగబాబు పాల్గొన్నారు.


ఆగిరిపల్లి మండలం ఈదులగూడెంలో స్టాల్‌ను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు


మైలవరంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత



ఏ.కొండూరు మండలం చీమలపాడులో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు


గంపలగూడెంలో మందులు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


రాయనపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్

అన్నపూర్ణాదేవీ నమోస్తుతే


తిరువూరు అష్టలక్ష్మీ ఆలయంలో ధైర్యలక్ష్మి అలంకారం


నూజివీడులో అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన కోట మహిషమ్మ


నెమలిలో ధైర్యలక్ష్మిగా అమ్మదర్శనం

నూజివీడు: దసరా ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో కొలువైన కోట మహిషాసురమర్దిని అన్నపూర్ణాదేవి అలంకరణలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు.

పుట్రేలలో..

పుట్రేల (విస్సన్నపేట): మండలంలోని పుట్రేల గ్రామంలో మారెమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా సందర్భంగా అమ్మవారు అన్నపూర్ణా దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ చైర్మన్ కోటగిరి వెంకట సత్య శేష సునీల్ కుమార్, ఈఓ సీతారామయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మైలవరంలో..

మైలవరం: దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మైలవరం కేడీసీసీ బ్యాంక్ వద్ద శ్రీదుర్గా మోటార్ మెకానికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలువ పందిట్లో ఏర్పాటు చేసిన అమ్మవారు మంగళవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అమ్మవారిని దర్శించు కుని పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యేపాల్గొన్నారు.

గాయత్రీదేవికి విశేషపూజలు

తిరువూరు: శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడోరోజు పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించారు. తిరువూరు పోలీసుస్టేషన్లో దసరా ఉత్సవాలలో భాగంగా ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో సిబ్బంది అమ్మవారికి పూజాదికాలు జరిపారు.

ధైర్యాన్ని ప్రసాదించు మాతా..

నెమలి(గంపలగూడెం): మానసిక ధైర్యాన్ని, శారీరక దృఢత్వాన్ని ప్రసాదించు తల్లీ.. అంటూ శరన్నవరాత్రుల మూడో రోజు మంగళవారం గంపలగూడెం మండలం నెమలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు ధైర్యలక్ష్మిని కోరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి గోపాలచార్యులు, అర్చక బృందం విశేష పూజలు నిర్వహించారు.

అన్నదానం

ఉటుకూరు(గంపలగూడెం): శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా గంపలగూడెం మండలం ఉటుకూరు గాంధీ సెంటర్లో వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరం వద్ద మంగళవారం భక్తులకు అన్నదానం చేశారు. ముందుగా అన్నపూర్ణాదేవికి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు.

గాయత్రీ మాతా నమోస్తుతే..

బలివే(ముసునూరు): గాయత్రీ మాతా నమోస్తుతే! అంటూ అమ్మవారికి భక్తులు మంగళవారం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. దేవీ శరన్నవ రాత్రులను పురస్కరించుకుని మూడో రోజు మంగళవారం గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. బలివేలోని రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ నాగుల నాగేశ్వరరావు, ఈఓ కొండలరావు ఆధ్వర్యంలో అర్చకులు అమర్‌బాబు రాజరాజేశ్వరి అమ్మవారికి గాయత్రీ దేవి అలంకారంలో దర్శన అవకాశం కల్పించారు.

అన్నపూర్ణ దేవీగా..

చాట్రాయి: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారికి భక్తులు పూజలు చేశారు.

తైక్వాండోలో ఎల్‌బీఆర్‌సీఈ విద్యార్థుల ప్రతిభ


తైక్వాండో పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అప్పారావు

మైలవరం: ఎన్టీఆర్ జిల్లా ఓపెన్ టోర్నమెంట్ తైక్వాండో పోటీలలో మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల షేక్ చాన్‌పాషా, జి. కల్యాణి ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానంలో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు తెలిపారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా తైక్వాండో సంఘం ఆధ్వర్యంలో పటమట కేబీసీ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం పోటీలు జరిగినట్లు తెలిపారు. జిల్లా సీనియర్, జూనియర్ బాలబాలికల తైక్వాండోలో ఎల్‌బీఆర్‌సీఈ విద్యార్థుల ప్రతిభ జట్లను ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. బాలుర విభాగంలో షేక్ చాన్‌పాషా ప్రథమ స్థానంలో, బాలికల విభాగంలో జి. కల్యాణి ద్వితీయ స్థానంలో ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వైఎస్సార్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయిలో తైక్వాండో పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను విజయానికి ప్రోత్సహించిన కళాశాల పీడీ డాక్టర్ ఎన్వీ రాజ్‌కమార్, అసిస్టెంట్ పీడీ బేబీరాణి, ఎస్ దుర్గారెడ్డిని కళాశాల ప్రెసిడెంట్ జీ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే హరినాథ రెడ్డి అభినందించారు.

కంప్యూటర్ రంగంలో డీటీపీ పాత్ర కీలకం

మైలవరం: ఆధునిక కంప్యూటర్ రంగంలో డీటీపీ పాత్ర కీలకమని, ఒక పేజీని ఎన్ని సార్లెనా తుడిచివేసి ఎన్ని సార్లయినా రాసుకునే అవకాశం కల్పిస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు డీటీపీ సర్టిఫికెట్ కోర్స్ ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ రవి మాట్లాడుతూ డిగ్రీ పూర్తయిన తరువాత ఉద్యోగం లభించని నిరుద్యోగ యువతకు వెన్నుదన్నుగా డీటీపీ నిలుస్తుందన్నారు. సమాచారాన్ని చేరవేయడంలో డీటీపీ పాత్ర చాలా ప్రత్యేకమైనదని తెలిపారు. కోర్సు నిర్వాహకులు తెలుగు విభాగాధిపతి డాక్టర్ మెండా దేవనంద్‌కుమార్ మాట్లాడుతూ వివేకం, నైపుణ్యం, సామర్థ్యం ఈ మూడు సర్టిఫికెట్ కోర్సు లక్ష్యమని తెలిపారు. వ్యక్తి జీవితంలో ఈ మూడు ముఖ్యమైన కారకాలన్నారు. తెలుగు విభాగం తరపున గతంలో జర్నలిజం, ఇప్పుడు డీటీపీ పూర్తి చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రిన్సిపాల్ యోగ్యతాపత్రాలను అందజేశారు.

ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్‌తో ఉపాధి అవకాశాలు

తిరువూరు: ఇంజినీరింగ్‌లో ఈసీఈ విద్యార్థులకు అపార ఉపాధి అవకాశాలున్నాయని తిరువూరు శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు తెలిపారు. కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపాధి కల్పనపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సృజనాత్మకతతో సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి ఎలక్ట్రానిక్స్‌పై పట్టు సాధించిన విద్యార్థుల కెరీర్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. నిత్యం సమాజానికి అవసరమైన ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌ను విద్యార్థులు ఆసక్తితో అభ్యసించాలన్నారు. ఈసీఈ విభాగాధిపతి హరికృష్ణ, కో-ఆర్డినేటర్ రంగారావు, కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ నాగేశ్వరరావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఏఓ కిషోర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

రెడ్డిగూడెం: వచ్చే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి కూడిపూడి సత్యం మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ హాలంపూర్ నుంచి హైదరాబాదు విశ్వరూప పాదయాత్రకు సంఘీభావంగా రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురం నుంచి మంగళవారం పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్పీ మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లాది వీరయ్య మాదిగ, ఎంఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ ఇంకొల్లు జమలయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ



తిరువూరు: తిరువూరు పోలీస్ ఇన్‌స్పెక్టరుగా షేక్ అబ్దుల్ నబీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వేకెన్సీ రిజర్వులో ఉన్న ఆయ న్ను తిరువూరు సీఐగా నియమించారు. బాధ్య తల స్వీకరణ అనంతరం స్థానిక ఎమ్మెల్యే కే రక్షణనిధి ని మర్యాదపూర్వకంగా కలిశారు. తిరువూరు సీఐగా ఉన్న భీమరాజు విజయవాడ సిటీ స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు.

నేడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమావేశం

తిరువూరు: ఏపీకి జగనే సీఎం ఎందుకు కావాలంటే కార్యక్రమంపై తిరువూరు నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల సమావేశం బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి తెలిపారు. బైపాస్‌రోడ్డులోని ఎట్ హోం ఫంక్షన్ హాల్లో జరిగే సమావేశానికి రాష్ట్ర పార్టీ ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు.